# మినీ కథ

"ఏంటిరా సుబ్బారావు, అలా ఉన్నావు?"

"ఏమోరా, భయంగా ఉంది!"

"దేనికి?"

"దేనికంటావేంటి? మున్న చేసిన పనికి. ఆ స్పాట్ అంతా మంటగా ఉంది. ఏవో చిన్న చిన్న పొక్కులు కూడా వేశాయి. ఒకటే మంట. యూరినల్స్ కూడా ఇబ్బందిగా వుంది. ఆ బిచ్చ ఎంతో ఫ్రెష్ క్వాలిటీ అని చెప్పావు."

"వాళ్ళలానే చెప్తారుగాని, నాకు తెలిసిన సెక్స్ స్పెషలిస్ట్ ఒకడున్నాడు. అయన దగ్గిరికిపోయి చూపిద్దాం!"

"సరే, ఏదో ఒకటి గమ్మున చెయ్యాలి నా కసలే భయంతో ఊపిరి ఆడటంలేదు!"

* * *

"చూడు సుబ్బారావ్ నీకు వచ్చింది పెద్ద డిసీజే గాని ఇంకా ప్రారంభ దశలో ఉంది గాబట్టి వర్రీ అవ్వవలసిన పని లేదు. రెండ్రోజులకొకసారి పెనిడ్యూర్ కొట్టిస్తాను. ఈ టాబ్లెట్లు వాడు, తగ్గిపోతుంది!" అంటూ ప్రిస్క్రైబ్ చేసిన చీటి ఇచ్చాడు డాక్టర్.

డాక్టరు ఫీజు, ఇంజెక్షన్లు, టాబ్లెట్లకి వంద చిల్లర అయ్యింది. సుబ్బారావుకి ప్రాణం ఉసూరుమంది.

'ఆ వంద రూపాయలిచ్చి మంచిదాని దగ్గిరికి వెళ్ళినా గొడవ ఉండకపోను అనవసరంగా పదిహేను రూపాయిలిచ్చి మొదల్సన్నీ తగిలించుకొచ్చాను. ఛీఛీ! అప్పటికి అడగనే అడిగాను దాన్ని. అబ్బే' లేదండి నేను, చాలా ఫ్రెష్!' అంది. దాన్ని తలచుకుంటేనే వళ్ళు మండి రక్తం ఉడికిపోతుంది. ఇలా అబద్ధమాడి ఎంతమందికి తన దగ్గిరున్న మెదల్ని తగిలించి పంపుతుందో-దానికి బుద్ధి చెప్పాలి.' మనస్సులోనే ఆవేశపడిపోయాడు. ఆ రోజు సాయంకాలం మరక వీధిలోవున్న ఆమె దగ్గిరకి పోయాడు.

గుమ్మంలో పాపాయమ్మ "రండి బావుగారూ!" అని పలకరించింది.

సుబ్బారావుకి లాగి తన్నాలనిపించింది. పైకి మామూలుగా "అది లేదా?" అన్నాడు.

"అదంటే రత్నమేనా?"

తలవూపాడు.

"రత్నం! రత్నం!" పిలిచింది పాపాయమ్మ.

"ఏంటి... ఏంటి బావగారూ"? నవ్వుతూనే సుబ్బారావుని పలకరించింది.

"బావంటే పళ్ళు రాలగొడతాను. నా మావ కూతుళ్ళు నీలాంటి బెండాలపు ముండలనుకున్నావా?" మనసులో అనుకున్నాడు.

"రండి"! అంటూ గదిలోకి తీసుకెళ్ళి తలుపేసి వంటిమీద గుడ్డలు ఒక్కొక్కటి విప్పుతూ వయ్యారంగా విసిరిపారేస్తుంటే...

"ఆపు!" అంటూ గట్టిగా అరిచాడు సుబ్బారావు.

"ఏమైంది బావగారూ!"

సుబ్బారావుకి వంట్లో మంటకూడ ఎక్కువైంది. "బావ గీవ-పీక నులిపేస్తాను! నన్నెంత మోసం చేశావు. ఫ్రెష్ గిష్ అని. నీ వల్ల రోగంవచ్చి చస్తున్నాను"

"అందుకు నన్నేం చెయ్యమంటావు?"

"ఆ రోజు ఫ్రెష్ అని ఎందుకు అబద్ధమాడావు?"

"అది మా వృత్తి ధర్మం!"

"వృత్తి ప్రక్కనపెట్టి ధర్మం బాబూ అంటే ఆ పదిహేనురూపాయలు నీ మొఖాన కొట్టి పోయేవాడినిగా!"

"నీ బోడి ధర్మం ఎవడికి కావాలి? నేనేమన్నా అడుక్కునేదాన్ననుకున్నావా?"

"అంతకన్నా నీచమైనదానివి."

"ఏయ్ మాటలు జాగ్రత్తగా, రానియ్! ఊరుకుంటున్నానని నీ ఇష్టం వచ్చినట్లు వాగుతున్నావా! నువ్వొచ్చి వెళ్ళిన తరువాత నాకూ ఒక రోగం వచ్చింది తెల్సా!"

"వెధవ్వేషాలెయ్యకు. నాకు నువ్వే మొదటిదానివి. ముమ్మాటికి నా వల్ల నీ కెలాంటి రోగం రాదు, రాకూడదు."

"వచ్చిందయ్యా మొగుడా!"

"నేను నమ్మను!"

"నువ్వు నమ్మవు... వెర్రి దద్దమ్మవి... నే నొక చిన్న ఎక్స్పరిమెంట్ చేస్తాను" చూడు.

తలుపుతీసి బుర్రొకటే బయటకు పెట్టి బ్రోకరు అప్పన్నను పిలిచి నాలుగు కూల్ డ్రింక్స్ తెప్పించింది.

సుబ్బారావు అంతా అయోమయంగా చూస్తున్నాడు.

క్రిష్ణ దాసరి



"ఇవి నాలుగు రకాల కూల్ డ్రింక్స్- గోల్డ్‌స్పాట్, థమ్స్అప్, లిమ్కా, కిస్మత్- అవునా కాదా?"

"అవును."

ఒక గాజుగ్లాసు తీసుకుని కొద్దిగా గోల్డ్‌స్పాట్ పోసి ఎలా వుందో చెప్పమంది.

## ఎక్స్‌పెర్‌మెంట్

తాగాడు, బాగుందన్నాడు.

కొద్దిగా గోల్డ్‌స్పాట్, కొద్దిగా థమ్స్అప్ కలిపి తాగమంది.

"అబ్బా, పగరుగా అదోలా ఉంది!" అన్నాడు.

మళ్ళీ గోల్డ్‌స్పాట్, థమ్స్అప్, లిమ్కా కలిపి తాగమంది.

"అబ్బా, ఛండాలంగా ఉంది!" అన్నాడు.

మళ్ళీ గోల్డ్‌స్పాట్, థమ్స్అప్, లిమ్కా, స్మత్ కలిపి తాగమంది.

"చిఛ్ఛీ... బాబోయ్.. వాఁక్...!" డోక్కోబోయాడు.

"చూశావా! నాలుగు రకాలు కలుస్తేనే ఇంత ఛండాలంగా ఉంది. మరి రోజుకి నాలాంటోళ్ళ దగ్గిరికి నలభైమంది వస్తుంటారు. ఇక మేమెలా ఉంటామో తెల్సుకో! అంతేగాని, సాని దగ్గరికొచ్చి నీవు ఫ్రెష్‌వా, పాతాళగంగవా అనడిగితే ఎవత్తికూడా నిజం చెప్పదు. అలా నిజం చెబితే మాలాంటోళ్ళకి కూడు ఉండదు. తింటానికి తిండి లేక మేమిలాంటి నీచాతినీచమైన బ్రతుకు బ్రతుకుతున్నాం. అంతేగాని నీలాంటి వాళ్ళని రోగగ్రస్తుల్ని చెయ్యాలని కాదు. కాని మీలాంటోళ్ళు, నాలాంటోళ్ళ దగ్గిరికివచ్చి వెళ్ళిన తరువాత మీ అంతట మీరే జాగ్రత్తపడాలి" అంది అతి వినయంగా.

సుబ్బారావుకి చాలా సిగ్గనిపించింది. ఏం మాట్లాడాలో అర్థంకాక పదిహేను రూపాయలిచ్చి లేచి వెళ్ళిపోతుంటే ఆమె వెనక్కిపిలిచి అయిదురూపాయ లిచ్చేసింది.

"ఇవెందుకు?" అనడిగాడు.

"మీరు నా దగ్గిరికొచ్చి ఏమి చెయ్యలేదు. ఇకపోతే నాలుగు కూల్‌డ్రింక్స్‌కి పది రూపాయలు మిగిలిన అయిదు రూపాయిలివి. తీసుకువెళ్ళండి. ఇలాంటి కొంపలకి ఎప్పుడూ వెళ్ళకండి. అంతగా కోరిక ఎక్కువైతే పెళ్ళి చేసుకోండి, వెళ్ళండి...బుద్రదించు"కుని సిగ్గుపడుతూ ఇంటిముఖం పట్టాడు పాపం, సుబ్బారావు. *



## 'చెయ్యి తిరగని రచయిత' మినీ కథ

శేఖర్ వర్ధమాన రచయిత. రచనా వ్యాసంగం ప్రారంభించి కొద్దికాలమైనా, పుంఖాను పుంఖాలుగా రచనలు చేశాడు. నవలికలు, కథలు, కవితలు, మినీకథలు ఒకటేమిటి? అన్నీను. పైగా అతనిలో ప్రత్యేకత ఏమిటంటే, అతను రాసినవన్నీ అతనికి అమితంగా నచ్చేవే.

ఒక పత్రికనుండి తిరిగివచ్చిన కథ మరో పత్రికకు పంపేవాడు. మొదటిపేజీ మీద 'ఆర్' అని వ్రాస్తారు కాబట్టి దాన్ని తీసెయ్యడం, చివరి పేజీమీద పత్రికా కార్యాలయపు ముద్ర వేస్తారు కాబట్టి చివరి పేజీ చింపెయ్యడం, ఆ రెండు పేజీలు వ్రాసి మళ్ళీ మరో పత్రికకు "అవతల కోర్టులోనికి బంతి విసిరినట్లు" పంపడం జరుగుతూండేవి. కాగితాలు రంగు మారకుండా, ఒకే రంగు కాగితాలు ఒక రీలు కొని జాగ్రత్త చేసుకునేవాడు.

రచనలు తిరిగి వచ్చినందుకు బాధపడే వాడుకాదు కాని, ఆ తిరిగిరావడం ఎవరైనా చూస్తే, నవ్వితే అతనికి ఆత్మహత్య చేసుకోవాలన్నంత టెన్షన్ వచ్చేది.

ఒక ప్రముఖ పత్రిక నవలల పోటీ పెడుతోందని తెలిసి, కుడిచేయి నొప్పి పుట్టేవరకూ ఒక వారంరోజుల్లో ఒక నవల వ్రాసి ఆ పత్రికకు పంపాడు.

ఒక నెల తరువాత ఆ పత్రికనుంచి తిరిగి వచ్చింది నవల.

శేఖర్ ఆ పత్రిక వాళ్ళకు ఓ ఉత్తరం వ్రాశాడు.

"సంపాదకులకు

నమస్కారం-

నేను పంపిన 'మోడు బారిన జీవితం' నవల తిప్పి పంపించారు సంతోషం. కాని నేను వ్రాసిన ఆ నవలకు పదిహేనో పేజీ నుంచి కొన్ని పేజీలు పిన్ చేశాను. కనీసం ఆ పిన్ కూడా విప్పలేదు. మీ కార్యాలయంలో దీనిని బట్టి మీరు వర్ధమాన రచయితల రచనలు అస్సలు చదవడంలేదని ప్రస్ఫుటంగా తెలుస్తోంది. నేను వర్ధమాన రచయితలందరి తరఫున తీవ్ర నిరసన తెలియచేస్తున్నాను. నాకు సమాధానం ఇస్తే సంతోషం-"

దీనికి పత్రికా కార్యాలయంనుండి కొన్ని రోజులకు జవాబు వచ్చింది.

"నమస్తే-

మా పత్రిక అంటే మీకు గల గౌరవాభిమానాలకు కృతజ్ఞతలు. మీ నవల పంపినందుకు చింతిస్తున్నాం. మా అభిరుచి మేరకు మీ నుండి రచనలు వస్తాయని ఆశిస్తున్నాము.

ఇకపోతే-

మీ నవల "మోడు బారిన జీవితం" గురించి మా సంపాదకవర్గంలో ఏ ఒక్కరూ మీ నవలను పిన్ చేసిన చోటుకు అయినా కనీసం చదవడానికి విఫలయత్నం చేశారని వ్రాయడానికి చింతిస్తున్నాము.

కృషి చేయండి బాగా. -ఎడిటర్

శేఖర్‌కి ఆ ఉత్తరం చదివాక ఒంట్లో 'రక్తమంతా ముఖంలోకి చిమ్మినట్లు ముఖం ఎర్రగా అయిపోయింది. *

## వడ్డేపల్లి పదాలు

ఏ చట్టాలకు వెరువక
'లా' కనలే పట్టువడక
లక్షణంగా చేసే
లాఠీలకు గురిచేసే
'లాకప్'ల మరణాలు,
'ఖాకీ'ల దారుణాలు!

*

మొదటి నుండియూ లొంగక
మూర్ఖ లక్ష్యమును వీడక
'ఖాకీ' సిబ్బందికే
కలవరమ్ము కల్పించే
ఉగ్రవాద దారుణాలు,
మతోన్మాద కారణాలు!